స్థాపితం : 1930

LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




# జమీన్ రైతు




సంపుటి : 78 సంచిక 2 12-1-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

### గడ్డు సమస్యల చిక్కుముడిలో చిక్కిన ముఖ్యమంత్రికి

# ముందున్నది ముళ్ల బాట



రాష్ట్ర రాజకీయాలు రోజు రోజుకీ వేడెక్కి పోతున్నాయి. ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఉద్విగ్న పరిస్థితులు నెలకొంటున్నాయి. ఏదో తెలియని శక్తి తెర వెనుక బలీయంగా పని చేస్తున్న సూచనలు కన్పిస్తున్నాయి. పైకి మాత్రం ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కుర్చీ పదిలంగా కన్పిస్తున్నది. కదిలించలేని స్థిరత్వం కళ్లకు కడుతున్నది. గడచిన మూడేళ్లలో ఆయన తిరుగులేని నేతగా మనగలిగాడు. కాంగ్రెస్ చరిత్రలో ఏ ముఖ్యమంత్రికీ సాధ్యం కాని శక్తియుక్తులతో పాలన చేశాడు. చిన్నపాటి అసమ్మతి సవ్వడి కూడా విన్పించకుండా నొక్కిపెట్టాడు. తోకాడించాలని తహతహలాడిన వారిని సోదిలోకి కూడా మిగలకుండా అణిచివేశాడు. ఎన్ని సమస్యలు వచ్చినా సాహసంతో ఎదుర్కొన్నాడు. వాటంతటవి సమసి పోయేలా చేసుకున్నాడు. ఆ ఏకఛత్రాధిపత్యం, ఆ శత్రు దుర్భేధ్య కవచం, ఆ రాజకీయ చాణక్యం మెల్లమెల్లగా మసక బారుతున్నాయి.

మంత్రివర్గ విస్తరణ మహా తలనొప్పిగా మారింది. చేస్తే, తిరుగుబాటు భయం; చేయకుంటే చేతకానివాడన్న నింద భరించాల్సిన అవమానం. తెలంగాణా సమస్య రోజు రోజుకూ పెనుభూతంగా మారుతున్నది. కెసిఆర్‌ను సంభాలించడం వైఎస్‌కు చిటికెలో పని. కానీ స్వంత పార్టీలో రాజుకొంటున్న నిప్పు, దావానలం వలె మారకుండా ఆర్పగలిగే తారక మంత్రం ఆయన అమ్ముల పొదిలో లేదు. అసమ్మతి వాదుల సంఖ్య మెల్లమెల్లగా పెరుగుతున్నది. మా ధోరణి సరైనది కాదనుకుంటే, ఢిల్లీ పెద్దలు ఎవరో ఒకరైనా మాకు బుద్ధి చెప్పాలి కదా, వారు ఊరుకున్నారు అంటే, మేము చేసే పని ఢిల్లీ దొరలకు సగించినట్లు వుంది అని అర్థం అంటూ మర్రి శశిధరరెడ్డి వివరణలు ఇస్తున్నాడు. పోతిరెడ్డిపాడు పెనుభూతం వలె వెంటాడుతున్నది. ఇటు ప్రతిపక్షాలు, అటు స్వపక్ష నేతలు కలిసి దాన్ని కోతి పుండు బ్రహ్మాండంగా తీర్చిదిద్దుతున్నారు. రామోజీరావు రగడ వుండనే వుంది. మొత్తం ప్రతిపక్షంతో ఢీకొనడం ఒక ఎత్తు, ఈనాడుతో పేచీ కొనసాగించడం ఒక్కటే ఒక ఎత్తు. ఏ క్షణంలో ఏ తప్పు భూతద్దంలో ప్రజల ముందుకు వెళ్తుందో ఊహించడం కష్టం. అట్లని తప్పులు లేకుండా పాలన చేయడం తన కలివయ్యే పని కాదు. ఢిల్లీ పెద్దలు తన పట్ల అభిమానం చూపడానికి తన అందచందాలు కారణం కాదు.. తాను నెలనెలా సమర్పించుకొనే ముడుపులే వారిలో ఆ సానుకూలతను నిలబెడుతున్నాయి. వారికివ్వాలంటే, తాను తీసుకోవాలి కదా? ఈనాడుతో లడాయి పెట్టుకున్న తర్వాత, తనను ఏదో అదృశ్య శక్తి వెయ్యి కళ్లతో కాపు కాస్తున్నదన్న భీతి గిలి పెడుతున్నది.

వారం రోజులు కరెంటు కొరత ఏర్పడితే, రాష్ట్రం మొత్తాన్ని అల్లకల్లోలం చేశాయి ప్రతిపక్షాలు. ప్రజలలో తన పట్ల అసహనం పెరగకుంటే వారికి అంత శక్తి వచ్చే ప్రశ్నే లేదు. అసహనం ఎందువల్ల? చేసిన మంచి పనులన్నీ ఏమై పోయాయి?

ఢిల్లీ పెద్దలకు ఒక్క కేక పెడితే, పిజెఆర్, మర్రి శశిధరరెడ్డిల నోళ్లు మూతపడి పోతాయి. దిగ్విజయ్‌సింగ్ తన జట్టులో వున్నట్లే కన్పిస్తున్నాడు. అడగకుండానే తనను పొగుడుతున్నాడు. నా అండ నీకుందని నమ్మబలుకుతున్నాడు. కానీ అసమ్మతి వాదులు గొంతు పెంచుకుంటూ పోతుంటే, చూస్తూ సహిస్తున్నాడు. ఈ దొంగాట ఆడడంలో అధిష్టానం వుద్దేశం ఏమిటి? ఈ మూడేళ్లలో తాను కట్టిన ముడుపులన్నీ ఏమై పోయాయి?

కొరవ 14 పేజీలో

## పొన్నాల గొంతుకు పోతిరెడ్డిపాడు ఉచ్చు!

-4వ పేజీలో

## రెండవ ఎస్ఆర్‌సి ఎట్లా సాధ్యం?

-4వ పేజీలో

## కిరాయి హంతకులతో నెల్లూరు ఎమ్మెల్యేల దోస్తీ!

-3వ పేజీలో

లోపలి పేజీల్లో...

- మురికి కాలువల్లో జీవన సమరం
- ఈనాటి నెల్లూరు ఘనత - ఎయిడ్సా?
- జూనియర్ ఎన్టీఆర్‌కు సమీరారెడ్డి షాక్
- కలెక్టర్‌కు వచ్చింది ఏ జ్వరం?
- చింతవరంలో చితుకుతున్న పేదల బ్రతుకులు



### పోతిరెడ్డిపాడుపై సవాళ్లతో

# పొన్నాల గొంతుకు ఉచ్చు!

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ వివాదం ఇరిగేషన్ మంత్రిని నిలువునా' ముంచుతున్నది. తప్పించుకోలేని ఉచ్చులో బిగిస్తున్నది. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిని ఇరకాటంలో పెట్టడానికి అసమ్మతి ఎమ్మెల్యే సోదరులు రేకెత్తించిన రగడలో యాదృచ్ఛికంగా తలదూర్చాడు పొన్నాల. ఈ రెగ్యులేటర్ నిర్మాణ ప్రతిపాదన ఆయనది కాదు. దానికి సంబంధించిన ఏ నిర్ణయంలోను ఆయన ప్రమేయం లేదు. ముఖ్యమంత్రి పేషీ నుంచే అవసరమైన ఆదేశాలు వెళ్తున్నాయి; నిర్ణయాలు జరిగి పోతున్నాయి. అసెంబ్లీలో ఈ ప్రస్తావన వచ్చినప్పుడు కూడా ముఖ్యమంత్రే స్వయంగా అన్ని ప్రశ్నలకూ సమాధానం చెప్పాడు. మొన్నటికి మొన్న కాంగ్రెస్ మేధోమథన సదస్సులో కూడా ఆయన దీనిపై సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఎవరెన్ని రకాలుగా అడ్డుపడినా ఆ నిర్మాణం ఆగదని చెప్పడంతో పాటు, దాన్ని ఊసెత్తారంటే మొత్తం తెలంగాణా ప్రాజెక్టులకే ఎసరు పెడతానని పరోక్ష హెచ్చరిక కూడా చేశాడు.



పోతిరెడ్డిపాడు వల్ల రాయలసీమకు ఒరిగే లాభం ఎంత, తెలంగాణాకు జరిగే నష్టం ఎంత అన్న చర్చ ఎన్టీఆర్ హయాం నుంచే నడుస్తున్నది. ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. ఇప్పట్లో వచ్చే సూచనలు కూడా లేవు. కాంగ్రెస్ లోపల పి.జనార్ధనరెడ్డి, మర్రి శశిధరరెడ్డి, కాంగ్రెస్ బయట కెసిఆర్ దీన్ని ముఖ్యమంత్రి మీద దాడికి ఒక అస్త్రంగా వాడుతున్నారు. పొన్నాల లక్ష్మయ్య ఇది వరకు ఒకసారి అసమ్మతి సోదర ద్వయానికి దీనిపై సుదీర్ఘ వివరణ ఇచ్చారు. పిసిసి అధ్యక్షుడి సమక్షంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేసాడు. అంతటితో తన బాధ్యత తీరి పోయిందనుకుంటే పేచీ వచ్చేది కాదు. పోతిరెడ్డిపాడు వల్ల తెలంగాణాకు నష్టం జరగదని తాను బహిరంగ చర్చలో నిరూపిస్తానని, అది సాధ్యం కాకుంటే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరాడాయన. అంత గట్టిగా ఎదురు దాడికి దిగితే ముఖ్యమంత్రి మెచ్చుకొంటాడని ఆశ పడ్డాడే తప్ప, దానివల్ల తన గొంతుకు ఉచ్చు బిగిస్తుందని ఊహించలేక పోయాడు. తెలంగాణా సమస్యలతో జనాన్ని రెచ్చగొట్టే అవకాశం కోసం ఎదురు చూస్తున్న కెసిఆర్ ఈ సవాల్‌ను వెంటనే అందిపుచ్చుకుని, సమయం, స్థలం నువ్వు చెప్పు, నేను సిద్ధం అని ప్రకటించడంతో పొన్నాల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక వలె మారింది. మరొక ప్రక్క పిజెఆర్ బృందం, తెలుగుదేశం పార్టీ కూడా కెసిఆర్‌తో గొంతు కలిపాయి.

కృష్ణానదీ జలాల సమస్య చాలా సున్నితమైనది. ఎన్నో సంక్లిష్ట సమస్యలతో కూడుకున్నది. పొరుగు రాష్ట్రాలు, సుప్రీంకోర్టు, నదీ జలాల పంపిణీ కమిషన్ వంటి వాటన్నిటితో ముడిపడింది. కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కష్టం అనే తీరులో వుంటున్నది. వాటిపై బహిరంగ చర్చ రాష్ట్రానికి ఎంత మాత్రం మంచిది కాదు. పోతిరెడ్డిపాడు వల్ల తెలంగాణాకు నష్టం జరగదు అని నిరూపించడం ఆ దేముడితరం కూడా కాదు. చాలీచాలని నీళ్లను నలుగురికీ సర్దుబాటు చేయక తప్పని పరిస్థితిలో అందరినీ సమాధాన పరచడం ఎట్లా సాధ్యం? చర్చలో ఇంజినీరింగ్ నిపుణులు వేసే ప్రశ్నలకు ప్రభుత్వం వద్ద సమాధానాలు వుండే అవకాశం లేదు.

ఆ ఇరకాటంలో పొన్నాల రాజీనామా కోరి తీరుతాయి ప్రతిపక్షాలు. సవాల్ చేసిన పాపానికి ఆ కోరిక మన్నిస్తే, పొన్నాల రాజకీయంగా పతనమై పోతాడు. ఇప్పటికే ఎం.సత్యనారాయణరావు పిచ్చి ప్రేలాపనలు, సవాళ్లు కరీంనగర్ ఉపఎన్నికకు దారితీసి, కాంగ్రెస్ నానా ఇబ్బందులు పడుతున్నది. చచ్చిపోయిందనుకున్న తెలంగాణా విభజన వుద్యమం పునరుజ్జీవం పొందింది. ఈ పోతిరెడ్డిపాడు గొడవ మరెన్ని సమస్యలకు దారితీస్తుందో ఊహించడం కష్టం. తెలంగాణాతో పాటుగా కోస్తా జిల్లాలోను అలజడి రేగినా ఆశ్చర్యం లేదు.



నెల్లూరులో జరిగిన ఖోఖో పోటీలలో క్రీడాకారులతో కలిసి నృత్యమాడుతున్న జిల్లా కలెక్టర్ రవిచంద్ర

పోతిరెడ్డిపాడు వల్ల కృష్ణా నికర జలాల మీద హక్కు వున్న కృష్ణా, గుంటూరు జిల్లాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందన్న ఆందోళన ఇప్పటికే చాపక్రింద నీరు వలె ప్రాకుతున్నది.

రాష్ట్రంలో నీళ్ల ఘర్షణకు, రాజకీయ సంఘర్షణలకు దారితీసే సున్నిత సమస్యపైన చవకబారు సవాళ్లు విసరడం ద్వారా పొన్నాల లక్ష్మయ్య పెద్ద పొరపాటు చేశాడు. అందుకు ఆయన మూల్యం చెల్లించక తప్పదు. సంయమనంతో, సామరస్యంతో పరిష్కరించవలసిన సమస్య మీద తన మంత్రులు ఘర్షణ వైఖరి అవలంభించడాన్ని ముఖ్యమంత్రి ఎట్లా సహిస్తున్నాడో అర్థం కావడం లేదు. కరీంనగర్ చేదు అనుభవం తర్వాత కూడా ఆయనలో జాగ్రత్త కలగక పోవడం దురదృష్టకరం.

## ఎస్సార్సీ ఎట్లా సాధ్యం?

తెలంగాణా సమస్యను వెనక్కు నెట్టడానికి రెండవ ఎస్సార్సీ నియామకాన్ని అడ్డుపెట్టాడు ముఖ్యమంత్రి. ఆయన కోరిక మేరకే, దిగ్విజయ్‌సింగ్ ఈ మేరకు ప్రధానమంత్రికి వినతి పత్రం ఇచ్చారన్నది స్పష్టం. అయితే ఇది సమస్యను పరిష్కరిస్తుందా లేక మరింత పుండు రేపుతుందా అన్నది ప్రశ్న. రెండవ ఎస్సార్సీ అంటే, తెలంగాణ రాష్ట్రం ఇప్పట్లో రాదని అర్థం. అయితే అదంత సులభంగా జరిగే పనికాదు. ఎస్సార్సీ అంటూ ఏర్పడితే, ఒక్క తెలంగాణకు పరిమితం కాదు. విదర్భ, హరిత ప్రదేశ్, గూర్ఖాల్యాండ్ వంటి వేర్పాటు వాదాలన్నిటికీ జీవం పోసినట్లవుతుంది. ఈశాన్య రాష్ట్రాలలో లెక్కలేనన్ని కోరికలు పుట్టుకొని వస్తాయి. దేశం మొత్తం ముక్క చెక్కలయ్యే రీతిలో ఆందోళనలు విజృంభిస్తాయి. కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వాన్ని తమ భుజాల మీద మోస్తున్న వామపక్షాలకు కానీ, ఎన్‌సిపికి కానీ, సమాజ్‌వాది పార్టీకి కానీ అది ఎంత మాత్రం ఇష్టంలేని పని. ప్రతిపక్షంలో వున్న తెలుగుదేశం, బిజెపిలు కూడా ససేమిరా ఒప్పుకోవు. ఇంత మందిని కాదని, రాజశేఖరరెడ్డి ఒక్కడి కోసం రెండవ ఎస్సార్సీ నియమించే సాహసం ప్రధానమంత్రికి వుండదు. అది వీలే కాదు. సాధ్యం కాదని స్పష్టంగా తెలిసినా పరిష్కారాన్ని ఎంచుకోవడంలో ముఖ్యమంత్రి వుద్దేశ్యం ఏమిటన్నది ప్రశ్న. తాను అధికారంలో



వున్నన్ని రోజులూ తెలంగాణా ఏర్పాటు జరగదని తేల్చి చెప్పడానికే ఈ మార్గం అనుసరిస్తున్నాడని ఒక అభిప్రాయం. అది నిజం కావచ్చు. అయితే, ఈ ఎత్తుగడ తెలంగాణా వేర్పాటు వాదులను మరింత రెచ్చగొట్టినట్లు అవుతుందన్నది పరిశీలకుల భావన. ఆ ప్రతికూల పరిణామాలు ఎట్లా వుంటాయి, ఎటువంటి ప్రభావం చూపుతాయి అన్నది సమస్య.

ఏ దేశ మేగినా
ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని
'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల
సాంప్రదాయం




డెబ్బయ్ ఎనిమిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా నిప్పో రేడియం టార్చ్‌లైట్ అందిస్తున్నాము. 1-1-2007 నుండి 31-3-2007 మధ్య సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

సంవత్సర చందా రూ.200

జమీన్‌రైతు, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001.

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

# కడుపు నింపే బంగారం

కూటి కోసం కోటి విద్యలం టారు. ఎవరు ఏ పని చేసినా కడుపు నిం పుకొనేందుకే! ఉద్యో గాలు చేసేవారు, కూలీపనులకు వెళ్లేవారు, రిక్షా తొక్కేవారు. ఇలా ఎవరికి వారు రకరకాల పనులను కడుపు నిండను, కుటుంబాన్ని పోషించను చేస్తుం టారు. వీరందరిలోకి విభిన్నం మస్క టోళ్లు. బంగారం కోసం మురికి కాలు వల్లో, వీధుల్లోని మట్టిని జల్లెడ పట్టి, శుభ్ర పరుస్తూ నెల్లూరు చిన్న బజా రులో నిత్యం కనిపించే యూనా దులే మస్కటోళ్లు. వీరు అదృష్టాన్ని పరీక్షించు కొనేందుకు బంగారం వేట సాగించే వాళ్లు కాదు. తమ కడుపులు నింపు కొనేందుకు జీవన పోరాటం చేసేవాళ్లు. నిధులు, నిక్షేపాల కోసం కొండలు, గుట్టలు, దేవాలయాల్లో తవ్వకాలను జరిపే వారిని చూస్తుంటాం; వింటుంటాం. వీరికి భిన్నంగా పిసరంత బంగారం కోసం పొద్దుట్నుంచి సాయంత్రం వరకు మురుగులో వుంటూ ఆ నీటిని జల్లెడపడుతూ, వచ్చే మట్టిని శుభ్రపరుస్తూ బంగారం కోసం కళ్లు కాయలు కాసేలా అన్వేషించేవారు మస్కటోళ్లు. బం గారు పని చేసే వారు ఎక్కువగా వుండే చిన్నబజారు ప్రాంతాల్లో కాలువగట్టున వీరు కనిపిస్తుంటారు. మురికి కాలువ పక్కన మనం నడిస్తే ఆ దుర్గందం భరించలేక ముక్కు మూసు కొంటాం. రోడ్డుపై ఎక్క డన్నా మురుగునీరు చేరి వుంటే ఆ నీటికి దూరంగా వెళ్తుంటాం. అలాం టిది మస్కటోళ్లు పొద్దస్తమానం దుర్గంధం వెదజల్లే మురుగు కాలు వల్లో దిగి అందులోని మట్టిని చేతు లతో శు భ్రపరుస్తూ వుంటారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి నగ రానికి వచ్చి మస్కట్ పనిపై ఆధార పడి నూటయాభై కుటుంబాలు నగరంలో


నెల్లూరులోని పంట కాల్వ వద్ద మస్కట్ కడుగుతున్న యానాదులు

## మురికి కాలువల్లో జీవన సమరం

జీవిస్తున్నాయి. అందరూ చేసేది బంగారం కోసం వెతికేపనే. వారంతా పొద్దున్నే మూడున్నర, నాలుగు గంటలకల్లా బంగారు అంగళ్లు, బంగారు పని చేసే షాపులు వుండే వీధులన్నింటినీ శు భ్రం చేసి ఆ మట్టినంతటినీ సేకరి స్తారు. అలాగే కాలువల్లో వుండే మట్టిని శుభ్రపరచి చివరగా మిగిలిన మట్టిని సేకరిస్తారు. ఈ మట్టినంతా బస్తాల్లో వేసి ఎక్కువగా నీటి ప్రవా హం వుండే చోట చేర్చి తిరిగి శుభ్ర పరిచే పనిలో నిమగ్నమౌతారు. శుభ్రం చేసిన మట్టిలో నుంచి బంగా రం వెలికి తీసేందుకు వీరు కొంత సొమ్ము వెచ్చించి ద్రావకం, పాద రసం, వెలిగారంలను కొని ఆ మిశ్ర మాలన్ని కలిపి బంగారాన్ని గుర్తి స్తారు. సేకరించిన బంగారాన్ని, బం గారు వ్యాపారులకు అమ్మి వచ్చిన కొద్ది మొత్తంతో కుటుంబాన్ని పోషిం చుకొంటారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు కష్టపడితే వారు సంపాదించేది వంద రూపాయల లోపే వుంటుంది. గత 30ఏళ్లుగా


మస్కట్ సేకరించే పనిలో వున్న ఓ కుటుంబం

ఇదే వృత్తిలో జీవనం సాగిస్తున్నా మని, వేరే పని చేయలేమని సాం బయ్య 'జమీన్‌రైతు'కు చెప్పాడు.

### వీరి రూటే వేరు

వీరి ఆచార వ్యవహారాలు భిన్నంగా వుంటాయి. ఈ కుటుంబా ల్లోని ఆడపిల్లలను చేసుకోవాలంటే మగాళ్లు ఎదురుకట్నం ఇచ్చి వివా హం చేసుకోవాల్సి వుంటుంది. అయితే కట్నం కింద ఒక పీధిని అల్లు డిగా వచ్చిన వారికి ఇస్తారు. ఒకరికి కేటాయించిన ప్రాంతాల్లో వేరే వారు వచ్చి దిమ్మడం, బంగారం కోసం కాలువల్లో వెతకడం జరుగదు. మాటకు కట్టుబడి వుంటారు. ఒప్పం దం చేసుకొన్న వీధుల్లో ఆయా కుటుంబాలలోని భార్యాభర్తలు, పిల్లలు, వారి పిల్లలే ఈ వృత్తిని కొన సాగిస్తుంటారు. ప్రభుత్వం అందించే పథకాలు, ఇతరత్రా సహాయ సహకా రాల గురించి వీరికి ఏ మాత్రం తెలి యదు. ఇతరులకు దూరంగా తమ పనిలో నిమగ్నం కావడం, వచ్చిన డబ్బుతో జల్సా చేయడం మాత్రమే వీరికి తెలుసు. సభ్య సమాజంలో వీరి రూటే వేరనాలి.



## రావినూతల సువర్ణా కన్నన్

"ఏం అడగదు. అడిగినా పరాయివాళ్ళేం కాదుగా?" అని, లేచి వెళ్ళి బీరువాలోంచి రెండు జతల చిన్న చిన్న గాజులు, ఓ ఒంటిపేట గొలుసు తెచ్చి రమ మెళ్ళో వేసింది లలిత, సుమిత్ర వారిస్తున్నా వినకుండా.

"గుడ్! ఇదిగో ఈ బట్టలు కూడా వేసుకోమను" అంటూ ఓ పాకెట్ భార్యకందించాడు ప్రకాశరావు.

"నేనెంత చెప్పినా వినకుండా మహేష్‌కి, రమకి అన్నయ్య బట్టలు తెప్పించాడొదినా" అతని వెనక నిల్చున్న జనార్దన్ మెల్లగా అన్నాడు.

"మంచిపని చేశారు. వెళ్ళి ఈ బట్టలు వేసుకురండర్రా" అంటూ పాకెట్‌లోని బట్టలు తీసి మహేష్‌కి, రమకి ఇచ్చింది లలిత.

వాళ్ళ మొహాలు వెలిగిపోతే, సుమిత్ర మొహం మాత్రం వెల వెలపోయింది. బావగారు అక్కడే వుండడంతో ఏం అన్లేక మౌనంగా నిల్చుండిపోయింది.

పిల్లలిద్దరూ ఖరీదైన బట్టలు వేసుకుని వుత్సాహంగా వచ్చారు.

"దట్స్‌గుడ్," అన్నాడు ప్రకాశరావు. ఒక్క సుమిత్ర తప్ప అందరూ మెచ్చుకున్నారు.

"సరి! సరి! ఇంక పేరంటాళ్ళొచ్చే టైం అయ్యింది. పండ్లు, తాంబూలం, రవికలు సిద్ధంగా వున్నాయో లేదో చూడు సుమిత్రా! అంది లలిత వాతావరణాన్ని మార్చాలన్నట్టు.

ఆమె వూహ ఫలించింది.

"అన్నీ పాకెట్స్‌లో సిద్ధంగా వున్నాయక్కా! అంటూ గదిలోకి నడిచింది సుమిత్ర.

తేలిగ్గా వూపిరి తీసుకుంది లలిత.

ఆ సాయంత్రం ఆ భవంతి ఆవరణలోనే వున్న బ్రహ్మాండమైన ఆవరణలో, అతిరథ మహారథుల్లాంటి అతిథులతో పసందైన విందులతో, కళకళలాడింది బర్త్‌డే పార్టీ. పెళ్లంత హడావిడిచేసి కూతురి చేత కేక్ కట్ చేయించారు ప్రకాశరావు దంపతులు. అతిథులంతా కావేరిని ఆశీర్వదించి, అంత ఘనమైన పార్టీ అరేంజ్ చేసిన ప్రకాశరావుని అభినందిస్తూ, తాము తెచ్చిన విలువైన కానుకలిచ్చి వెళ్ళిపోతున్నారు.

కావేరికొచ్చిన కానుకలన్నీ జాగ్రత్త పరుస్తున్నాడు ప్రకాశరావు పర్సనల్ అసిస్టెంట్ భార్గవి. పిల్లలకి జోక్స్ చెప్పి నవ్విస్తున్నాడు శశాంక్.

"ఏమిటో! ఇంత మంది విలువైన కానుకలిస్తుంటే మనం ఇలా చేతులుముడుచు కూర్చోవాల్సొచ్చింది!" భారంగా అంది సుమిత్ర భర్తకి మాత్రం వినిపించేలా.

"నిజమే!" అన్నట్టు తల పంకించాడు జనార్దన్. పిల్లలు మాత్రం ఇవేం పట్టనట్లు ఏనాడూ చూడని అంత గొప్ప ఫంక్షన్ చూసినందుకు ఆనందపడి పోతున్నారు. అలాంటి వైభవం తమకి లేనందుకు రవ్వంత బాధ పడ్డారు.

"అక్కడ మనింట్లో అన్నం కూడా సరిగ్గా వుండదు. ఇక్కడ చూడు, ఎంచక్కా పెద్దమేడ, ఎ.సి రూమ్‌లు, చక్కని తోట, ఇంటినిండా నౌకర్లు! అబ్బా! ఇక్కడే వుండిపోవాలనిపిస్తోంది రమా!" అన్నాడు మహేష్.

"నిజమే! నాకూ వుండాలనే వుంది, అయినా ఇది మనిల్లుకాదురా" దిగులుగా అంది రమ.

"ఆ మాటకొస్తే శశాంక్ ఇల్లేంటి ఇది? తనిక్కడ దర్జాగా వుండడం లేదూ!" అన్నాడు మహేష్. శశాంక్ ఇంచుమించు తన ఈడువాడే అయినా ఇక్కడ వుండి స్వర్గసుఖాలు అనుభవిస్తున్నాడన్న కసి వుంది తన మనసులో...

"శశాంక్ బావకి అమ్మా నాన్నా ఎవరూ లేరుగా, అందుకే ఇక్కడున్నాడు. కానీ మనకి అమ్మా నాన్నా వున్నారుగా?" అమాయకంగా అంది రమ.

"హు! మనక్కూడా అమ్మా నాన్నా లేకపోతే ఎంత బావుండును!" అనుకున్నాడు మహేష్. కానీ పైకి అన్లేదు.

"పోనీ మనమందరం ఇంకా కొన్నాళ్ళు ఇక్కడే వుంటే?" మళ్ళీ రమే అంది.

"ఏం వుంటాం! మనం రేపే వెళ్ళిపోతామని అమ్మ చెప్పింది" దిగులుగా అన్నాడు మహేష్.

"ఏమిటి... ఒంటరిగా ఈ చెట్టుకింద కూర్చుని మాట్లాడుకుంటున్నారు? లోపలికి రండి. అందరూ వెళ్ళిపోయారు! అంటూ వచ్చాడు శశాంక్.

"పద!" అంటూ నీరసంగా కదిలారు అన్నా చెల్లెళ్ళు.

ఆ రాత్రి పడుకోబోయే ముందు ఇన్ని మిరపకాయలు, వుప్పులాంటివి దిష్టితీసి పోసింది సుమిత్ర కావేరికి.

"మన కళ్ళేపడేలా వున్నాయి పిల్లమీద!" అంది కావేరి బుగ్గలు లాగి ముద్దు పెట్టుకుంటూ.

"నిజమే సుమిత్రా! బంగారు తల్లిలా వుంది బిడ్డ. కానీ వట్టి అమాయకురాలు. చిన్న పిల్లలకుండాల్సిన పంతాలు పట్టు దలలు



అన్నలు తెలియవు. రేపె లాంటి మొగుడొస్తాడో గానీ" భారంగా అంది లలిత.

ఆమె మొహంలోని నీలినీడలు చూసిన సుమిత్ర "ఏమిటక్కయ్యా! పట్టుమని ఎనిమిదేళ్ళు నిండాయో లేదో అప్పుడే పెళ్ళి దాకా వెళ్ళి పోయావే! అయినా దానికి పెళ్ళీడు వచ్చే సరికి నీ ఇంటి ముందు యువరాజుల్లాంటి వరుళ్ల క్యూ కడతారు పెళ్ళి చేసుకుంటామని. వాళ్ళలో శ్రీరామచంద్రుడిలాంటి వరుణ్ణి చూసి అల్లు నిగా చేసుకుందువుగాని" ఇప్పట్నించే కంగారు పడకు!" అంది నవ్వేస్తూ

"ఛా! నాకు శ్రీరామచంద్రుడిలాంటి మొగుడొద్దు. వుట్టి అనుమానం మనిషి! ఎవరో ఏదో అన్నారని పాపం! సీతాదేవిని అడవికి పంపేశాడు!" రామాయణం కథ తెలిసి కావేరి కంగారుగా అంది.

ఆ పిల్ల మాటలకి అంతా నవ్వేశారు.

"మరెలాంటి వాడుకావాలే' శ్రీకృష్ణుడు లాంటివాడా?" అల్లరిగా అంది సుమిత్ర.

"అయ్యో! కృష్ణుడులాంటి మొగుడసలొద్దు! వట్టి దొంగ బుద్ధులు అతనూను!" చిన్ని మూతిని మరింత చిన్నగా ముడుస్తూ అంది కావేరి.

మరోసారి పకపకలాడారంతా...

"మరి నీకెలాంటి భర్త కావాలమ్మా?" ఆమె తల నిమురుతూ అన్నాడు అంతా వింటున్న జనార్దన్. క్షణం సిగ్గుపడింది కావేరి.

"అమ్మో! కావేరమ్మ సిగ్గు పడిపోతోంది. అంటే పెళ్ళికి తొందర పడిపోతోందన్నమాట! ప్రేమగా చూస్తూ అన్నాడు భీముడు.

హాలంతా నవ్వుల జల్లుకురవడంతో నౌకర్లతో సహా అందరూ అక్కడి చేరిపోయారు.

"కావేరీ, నిజంగా చెప్పు, నీకే దేవుడంటే ఇష్టం? ఏదో ఆలోచిస్తూ అన్నాడు మహేష్.

"ఎందుకు?"

"ముందు చెప్పు! రాముడు, కృష్ణుడు నీ కిష్టమైన దేవుళ్ళు కారని తెలిసిపోయింది. మరి నీకిష్టమైన దేవుడెవరు?"

"సరస్వతీ దేవి!" టక్కున అందికావేరి.

అంతా గొల్లుమన్నారు.

అయితే వాళ్ళెందుకు నవ్వారో ఆ పిల్ల కర్థంకాలేదు.

"నిజం! నాకు చదువంటే చాలా ఇష్టం. చదువుల తల్లి సరస్వతీదేవిగా?" అంది అమాయకంగా

"ఛ! మట్టిబుర్ర. నేనడిగింది అదికాదు ఎక్కడైనా ఆడవాళ్ళని ఆడవాళ్ళు పెళ్ళి చేసుకుంటారా?" పెద్ద ఆరిందలా అన్నాడు మహేష్.

"పెళ్ళి చేసుకోవడం ఏమిటి? దేవుళ్ళని ఎవరైనా పెళ్ళి చేసుకుంటారా, మగాళ్ళయితే మాత్రం? అదోలా మూతి తిప్పింది కావేరి.

"దేవుడంటే దేవుడనికాదు. దేవుళ్ళాంటి వాళ్ళని"

"అంటే రాముడు, కృష్ణుడు."

"ఆ!! అదే కానీ వాళ్ళలాంటి వాళ్ళు ఒద్దన్నావుగా అన్నాడు మహేష్.

"అవును, నాకలాంటి వాళ్ళొద్దు!"

"మరెలాంటి వాడు కావాలో చెప్పమ్మా! ముద్దుగా ఆమె చెంపలు నొక్కుతూ అన్నాడు జనార్దన్.

అందరూ కుతుహలంగానూ, తమాషాగానూ చూశారు.

"నాకు ... నాకు... అచ్చం శశాంక్ బావలాంటి అబ్బాయే కావాలి!" అంది కావేరి దూరంగా వున్న శశాంక్ కేసి అభిమానంగా చూస్తూ.

ప్రతిమల్లా అయిపోయారంతా...

(సశేషం)

### తాము మాత్రం భూ వ్యాపారంలో కోట్లార్జిస్తున్న అధికారులు

# చింతవరం పేదల పొట్ట కొడ్తున్నారు!

గూడూరు తాలూకా చింతవరం ప్రాంతంలో నెలకొల్పుతున్న టెక్స్‌టైల్ పార్క్ భూసేకరణలో రాజకీయవాదులు, అధికారులు కలిసి పేదల కడుపు కొడుతున్నారు. శ్రీలంకకు చెందిన మాస్ హోల్డింగ్స్ అనే కంపెనీ ఇక్కడ టెక్స్‌టైల్ పార్క్ నిర్మించడానికి సుముఖత చూపింది. అందుకోసం వారికి 750 ఎకరాల భూమి స్వాధీనం చేయబోతున్నారు. శ్రీలంకలోని ముఖ్యమైన రెడీమేడ్ వస్త్ర తయారీ కంపెనీలలో మాస్ హోల్డింగ్స్ కూడా ఒకటి. దాదాపు మూడు వేల కోట్ల రూపాయల టర్నోవర్‌తో వ్యాపారం చేస్తున్నది. శ్రీలంక, మెక్సికో, ఇండోనేషియాలతో పాటుగా భారతదేశంలో కూడా దానికి 30 చోట్ల ఫ్యాక్టరీలున్నాయి. దాదాపు 35 వేల మంది వుద్యోగులున్నారని చెప్తున్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన అడిదాస్, మార్క్స్ అండ్ స్పెన్సర్, నైక్ వంటి బ్రాండ్లకు అండర్‌వేర్, స్విమ్మింగ్ సూట్లు తయారు చేయడం ఈ కంపెనీ వ్యాపారం. అనుభవము, ఆర్థిక స్తోమత కల్గిన ఇటువంటి కంపెనీలకు కొత్త టెక్స్‌టైల్ పార్కుల అభివృద్ధి బాధ్యత అప్పచెప్పడం మంచిదే.

అయితే ఈ కంపెనీ చింతవరంలో తన గార్మెంట్ ఉత్పత్తి కర్మాగారం నిర్మించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద భూమి తీసుకుని, ప్రాథమిక వసతులు కల్పించి, టెక్స్‌టైల్ పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చే కంపెనీలను వెతికి పట్టి, వారిచేత ఫ్యాక్టరీలు కట్టిస్తుందట. ఈ వ్యాపారంలో కూడా వారికి పూర్వానుభవం వుంది. శ్రీలంక దేశంలోనే, తుల్హిరియా అనే గ్రామంలో ఇప్పటికే ఒక టెక్స్‌టైల్ పార్క్ నిర్మిస్తున్నారు. దానికోసం వారు పెడుతున్న పెట్టుబడి వంద కోట్ల రూపాయలు మాత్రమే. ఈ పార్క్‌లో పెట్టుబడి పెట్టడానికి ఇప్పటి వరకు ఒకే ఒక్క బహుళజాతి కంపెనీని ఆకర్షించగలిగారట. అది కూడా 30 మిలియన్ డాలర్లకు పరిమితమైన చిన్నపాటి పరిశ్రమ. మరొక అమెరికా కంపెనీతో చర్చలు జరుపుతున్నారట. ఈ శ్రీలంక పార్క్‌లో పరిశ్రమలు నడవడం ప్రారంభం కావాలన్నా మరొక ఏడాది వరకు సమయం పట్టవచ్చునని మాస్ హోల్డింగ్ కంపెనీ వెబ్‌సైట్ వార్తలు చెప్తున్నాయి.

తమ స్వంత దేశంలో, తమకు ఆర్థిక, సాంకేతిక పునాదులున్న చోట కేవలం 25మిలియన్ డాలర్ల స్థాయిలో టెక్స్‌టైల్ పార్క్ నిర్మించి, దాన్ని పూర్తి స్థాయి వినియోగంలోకి తేవడానికే ఇబ్బంది పడుతున్న కంపెనీ, నెల్లూరు జిల్లాకు వచ్చేసరికి 750ఎకరాల విశాల విస్తీర్ణం, 900 కోట్ల రూపాయల పెట్టుబడులకు ప్రణాళికలు రచించడం కొంత విచిత్రంగా కన్పిస్తున్నది. చింతవరం వంటి కుగ్రామంలో చిన్నదో చితకదో పరిశ్రమ అంటూ ఏర్పడడం ఆహ్వానించదగిన పరిణామం కాబట్టి, వారి శక్తి సామర్థ్యాల విషయం వివాదం చేయదలచుకోవడం లేదు. కానీ అందుకోసం జరుపుతున్న భూసేకరణలో పేద రైతుల కడుపు కొట్టడానికి కలెక్టర్ వంటి అధికారులు, రాజకీయ నాయకులు అమితాసక్తి ప్రదర్శించడం మాత్రం విచారకరమని చెప్పక చెప్పదు.

చింతవరం సముద్రతీర గ్రామం; అధిక భాగం నేల ఇసుక దిబ్బలతో నిండి వుంటుంది. చాలా భూములలో గడ్డి పరకలు కూడా మొలవవు. సిలికా మైనింగ్ చేయగలిగిన వారికి మాత్రం ఆ భూములలో సిరులు పండుతున్నాయి. సాగు యోగ్యమైన భూములకు కూడా నీరు పెద్ద సమస్య. సానాలనబడే సహజ సిద్ధ ఊట కాలువల మీద ఆధారపడి పంటలు పండించుకోవాలి. అది వీలు కానివారు బీడు పెట్టుకోవడం తప్ప చేయగలిగింది ఏదీ లేదు. టెక్స్‌టైల్ పార్క్ వస్తుందన్న ప్రచారం జరగడంతోటే, ఈ చుట్టుప్రక్కల గ్రామాలన్నిటిలో భూముల ధరలు ఒక్కసారిగా ఆకాశానికి ఎగిశాయి. అంతకు ముందు యాభై వేలకు కూడా కొనేవారు లేని ఎకరం ధర ఒక్కసారిగా ఐదు నుంచి పది లక్షల రూపాయలకు పెరిగింది. టెక్స్‌టైల్ పార్క్ ప్రతిపాదన సమాచారం ముందుగా తెలుసుకున్న రాజకీయవాదులు, అధికారులు మూడు నాలుగు నెలల క్రితమే ఇక్కడ పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేశారు. గూడూరు ఆర్డీఓగా రిటైర్ అయిన కత్తి సుబ్రహ్మణ్యం ఒక్కడే ఆరేడు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి, భూములు కొన్నాడట. జిల్లా అధికారులు కూడా చాలామంది కోట్ల

తరువాయి 14వ పేజీలో

## చెత్తలో చితుకుతున్న పసితనం



చెత్తకుండీల వద్ద ఆకలి తీర్చుకునే పిల్లలు నెల్లూరు నగరంలో వందల సంఖ్యలో దర్శనమిస్తున్నారు. ఇటువంటి వారిని చేరదీసే వారు లేకపోవడంతో వీరి జీవితాలిట్లా చెదరిపోతున్నాయి. తల్లితండ్రులు చనిపోవడం, పిల్లలను తల్లితండ్రులు వదిలేయడం, ఇంటి నుంచి పారిపోయి వచ్చిన పిల్లలు చెత్తకుండీల వద్ద తమ ఆకలి తీర్చుకుంటున్నారు. రాత్రి సమయంలో బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు, ఫుట్‌పాత్‌లపై నిద్రపోయి, పగటిపూట చెత్తకుండీల వద్ద వుంటున్నారు. చెత్తకుండీల్లోని కుళ్లిన తిండికి కూడా అనాధ పిల్లలు పోటీపడే సందర్భాలలో ఘర్షణలకు పాల్పడుతున్నారు. ఆ దృశ్యం చూస్తే, మనసు కల్లోలితమౌతుంది; గుండె బండ బారుతుంది. ప్రజా సంక్షేమం పేరిట లక్షల కోట్లు వెచ్చించే ప్రభుత్వాలు, ఈ పసి పిల్లలకు తిండి పెట్టలేక పోవడం, మన అభివృద్ధి తీరుకు దర్పణం.


ప్రతివారం రు 10వేలకు పైగా బహుమతులు

నెల్లూరీయుల వినోదం కోసం

సూపర్ తంబోల

21.1.2007తేది ఆదివారం

మధ్యాహ్నం 1 గంటకు

టెలివిజన్ గేమ్‌లన్నింటిలోకి తలమానికమనదగిన ప్రపంచ దేశాలన్నిటిలో ప్రాచుర్యం పొందిన మహా ప్రారంభం

జమీన్‌రైతు

Siti Cable

తంబోలా గేమ్

ఎసిఎన్ టివి ఛానల్‌లో

ప్రతి ఆదివారం ప్రసారమౌతుంది!



కలర్ టివిలు, సెల్‌ఫోన్ల వంటి బహుమతులు పంచి పెట్టబోతూంది!



కలర్ టివి

మొబైల్ ఫోన్

మీరు చేయవలసింది చాలా సింపుల్

జమీన్‌రైతు వార పత్రిక తోపాటుగా ఉచితంగా లభించే ఎంట్రీ టికెట్ చేతపట్టుకొని
ప్రతి ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు ఎసిఎన్ టివి చానల్ ఆన్ చేయండి.
తంబోలా గేమ్‌లో తీసిన నంబర్లు, మీ టికెట్ నంబరుతో సరిపోతే చాలు -
విలువైన బహుమతులు మీ స్వంతమౌతాయి!

ఎసిఎన్ టివి ఛానల్ ప్రసారమయ్యే గ్రామాలు, ప్రాంతాలన్నిటిలో
జమీన్‌రైతు వారపత్రిక లభ్యమౌతుంది. నేరుగా మీ ఇంటికి సంవత్సర చందా రూపంలో
తెప్పించుకోవాలనుకుంటే 2327354, 98489 66163 నంబర్లకు ఫోన్ చేయండి!

మెయిన్ స్పాన్సర్ | కో స్పాన్సర్

సెలక్షన్స్ — బ్యూటీ నావల్టీ వారి మెగా షోరూం, ట్రంకురోడ్డు, నెల్లూరు

వస్త్రం కలెక్షన్స్ — మయూరి హోటల్ ఎదురుగా, ట్రంకురోడ్డు, నెల్లూరు

శ్వేత ఎలక్ట్రానిక్స్ — రమాకాంత్ లాడ్జి ప్రక్కన, ట్రంకురోడ్డు, నెల్లూరు

సెల్‌ఫోన్ బహుమతుల స్పాన్సర్ : Big C

# పీచులింగు

అనగనగా ఒక ఊరిలో కట్టెలు కొట్టుకొనే ఆయన, అతని భార్య వుండేవాళ్లు. పెళ్లి అయ్యి చాలా సంవత్సరాలు అయినా వాళ్లకి పిల్లలు పుట్టలేదు. ఒకరోజు ఆయన కట్టెలు కొట్టి ఒక చెరువులో నీళ్లు తాగుతూ వుంటే ఒక పీచు టెంకాయ తేలుతూ నీళ్లలో వస్తుంది. ఆయన దానిని చూసి పట్టుకొని ఇంటికి తీసుకొని వచ్చాడు. అతని భార్యకి ఇచ్చి కూర వండమని అన్నాడు. అప్పుడు ఆమె కత్తితో కాయను కోయబోయింది. అప్పుడు కాయ "నన్ను కోయవద్దు నేనే ముక్కలవుతా" అనింది. అప్పుడు కాయ ముక్కలై దానిలోంచి బొటన వేలంత బుడ్డోడు బయటకు వచ్చాడు. ఆమె భయపడింది. అప్పుడు బుడ్డోడు "నేను మనిషిని. నేను ఇక్కడ వాడిని కాదు. వేరే దేశం వాడిని"



అన్నాడు. అప్పుడు ఆమె "నిన్ను నేను నా కొడుకుగా పెంచుకుంటాను" అని అన్నది. టెంకాయ పీచు నుండి వచ్చాడు కాబట్టి ఆమె వాడికి పీచులింగు అని పేరు పెట్టింది. వాడు అరిచేయంత పిల్లవాడు అయినాడు.

ఒకరోజు వాడు ఊరిలోకి వెళ్లాడు. అక్కడ ఒక ఆయన ఒక పందెం పెడుతున్నాడు. అదేమిటంటే రెండు వడ్ల కుప్పలు రెండు చెవులలో పోసుకుంటే అవి వాళ్లకే. అప్పుడే పీచులింగు ముందుకు వచ్చి, ఒక కుప్పని ఒక చెవిలో పోసుకున్నాడు. వేరే కుప్పని రెండో చెవిలో పోసుకున్నాడు. వాటిని ఇంటికి తీసుకొని వెళ్లి ఒక చెవిని ఒక ప్రక్కకు వంచాడు. అప్పుడు వడ్లు కిందపడ్డాయి. ఇంటి కప్పును తాకాయి. రెండో చెవిని మరో ప్రక్కకు వంచాడు. ఒడ్లు మరో పక్క పడ్డాయి. అప్పుడు వాళ్ల అమ్మ ఇవి ఎక్కడివి? అని అడిగింది. జరిగినదంతా చెప్పాడు పీచులింగు.

మరో రోజు వాడు బయటకు వెళ్లాడు. అక్కడ కొందరు ఇలా అనుకుంటున్నారు. ఊరి చివర ఒక నది వుంది. ఆ నది అవతల ఒక కోట వుంది. ఆ కోటలో చాలా బంగారం, వజ్రాలు వున్నాయి. కోటలో రాజు, రాణి వాళ్ల కుమార్తె వున్నారు. కాని పాపం ఒక ఒంటి కన్ను రాక్షసుడు వాళ్లని బంధించి వున్నాడు. అది విని పీచులింగు వాళ్ల అమ్మా నాన్నతో ఇలా అన్నాడు. "మన కష్టాలు తీరిపోతాయి. మీరు వడలు చేయండి. అవి మూటకట్టి నాకు ఇవ్వండి" అన్నాడు. వాళ్లు వడలు చేసి మూటకట్టి ఇచ్చారు. అప్పుడు వాడు అవి తీసుకుని పోతూ వుంటే ఒక కోడి కనిపించింది. ఎక్కడికి వెళుతున్నావ్? అని పీచులింగుని అడిగింది. "నది అవతలికి" అన్నాడు. నేను నీతో వస్తాను. నువ్వు నాకు ఒక వడ ఇవ్వాలి అనింది కోడి. సరే అన్నాడు పీచులింగు.

కొంచెం దూరం పోయాక ఒక కోతి వచ్చి కోడి అడిగినట్టే అడిగింది. సరే అన్నాడు పీచులింగు. కొద్ది దూరం పోగానే ఒక పిల్లి, కుక్క ఎదురు వచ్చి కోడి, కోతి అడిగినట్టే అడిగాయి. పీచులింగు సరే అన్నాడు. వాళ్లు నది దగ్గరకు వెళ్లాక, నదిని ఇప్పుడు ఎలా దాటాలి అని ఆలోచించాడు పీచులింగు. అప్పుడు కోడి ఒక ఈక తుంచి నీళ్లలో వేసింది. అది ఒక పడవలా మారింది. దానిలో ఎక్కి నదిని దాటి గట్టుకు చేరారు. కోటలోకి వెళ్లి అక్కడ అంతా చూశారు. అంతా బంగారం వుంది.

పీచులింగు ముందు రాక్షసుడిని చూశాడు. కోతి, పీచులింగుకు ఒక టోపి ఇచ్చి, నువ్వు ఇది పెట్టుకో ఎవరికీ కనిపించవు... రాక్షసుడు కన్నా పొడవు అవుతావు అన్నది. పీచులింగు టోపీ పెట్టుకొని వెళ్లి రాక్షసుడిని చంపాడు. పిల్లి, కుక్క రాజుని, రాణిని, కూతురిని కాపాడాయి. అప్పుడు రాజు తన కూతురిని పీచులింగుకి ఇచ్చి పెళ్లి చేశాడు. రాణి, పీచులింగుకి బంగారం ఇచ్చి ఇంటికి పంపింది. కోతి, కోడి, పిల్లి, కుక్క అడిగినట్లే వాటికి వడలు ఇచ్చి ఇంటికి వెళ్లాడు. అందరూ సుఖంగా వున్నారు.

*రచన: టి.హారిణి, 6వ తరగతి, మం.ప.ప్రా.పాఠశాల, రాజగోపాలరెడ్డినగర్, నవలాకులతోట, నెల్లూరు.*

# తిరంగా ముసల్మాన్

"ధర్మ వస్త్రాన్ని ధరించిన వాణ్ని
మూడు రంగుల్లో మునిగిన వాణ్ని
ఎవడ్రా నా దేశభక్తిని శంకిస్తుంది..."
అంటూ ప్రశ్నిస్తాడు.

"...మేరా జవాన్ హిందుస్థానీ
మేరా ఇమాన్ హిందుస్థానీ
మైహూ తిరంగా ముసల్మాన్"
అని ప్రకటిస్తాడు.

"... పరాయి పాలన పోయినా
'పరాయిలుగా' చూసేవాళ్ల పని పట్టాలి
కమురు వాసనను అంటగట్టే
కసాయిలకు ఖబడ్దార్...ఖబడ్దార్..!!
మేం ముసల్మానులమే కాదు
అసల్మానులం కూడా!!"

అని హెచ్చరిస్తాడు. 'తిరంగా ముసల్మాన్' రాజాహుస్సేన్.

నెల్లూరుతో దగ్గర సంబంధాలున్న మాజీ జర్నలిస్ట్, విమర్శకుడు, 'రాజాహుస్సేన్' రచించిన "తిరంగా ముసల్మాన్" కవితా సంపుటిలోని కొన్ని కవితలలో లౌకికరాజ్యం లోని ముస్లిం సోదరులు ఎదుర్కొంటున్న మానసిక, సామాజిక సంఘర్షణల భావజాలం సమర్థవంతంగా కవిత్వీకరించబడింది. మాతృభూమిలోనే, సొంతగడ్డపైనే సవతి బిడ్డలుగా పరిగణించబడుతూ, తమ దేశ భక్తిని శంకించడం పట్ల నిరసనను వ్యక్తపరచడం జరిగింది.

మొట్టమొదట 1991 ఫిబ్రవరిలో ఖాదర్ మొహియుద్దీన్ రాసిన కవిత 'పుట్టు మచ్చ'లో భారత ముస్లింల మనో భావాలు కవిత్వీ కరించబడ్డాయి. క్రమేణా బలమైన వ్యక్తీ కరణలతో తెలుగు సాహిత్యంలో ముస్లిం వాద కవిత్వం వెలువడ సాగింది. అయితే రాజాహుస్సేన్ 'తిరంగా ముసల్మాన్' సంపుటిలో మైనారిటీలుగా వున్న ముస్లింల అస్థిత్వాన్ని ఎరుక పరుస్తూ, తమ పట్ల దేశంలోని మెజారిటీ వర్గం చూపుల్లో కనిపిస్తున్న అనుమానాలను ఎండగడుతూ, అందుకు కారణమౌతున్న ఉగ్రవాదంపై కొరడా విసురుతూ –

"లష్కరా! లష్కరా
మా పాలిట ముష్కరా...
మా శాంతికి విఘాతం
మా సహనానికి పరీక్ష
మా సామరస్య భగ్నమే
నీ లక్ష్యమైతే
ఓ ఉగ్రవాదమా
నెరవేరని కలలుకంటూ
మంచుకొండల ఆవల
తోబా తోబా అంటూ
చెంపలేసుకునే తరుణం
ఇంకెంతో కాలం లేదు
ఉగ్రవాదమా!
ఇకనైనా తోకముడు"

అంటూ లోతైన ఆలోచనల ప్రకంపనలను సృష్టించాడు.

ఇదే సంపుటిలోని "చిరంజీవి నాన్న" కవితలో

అమ్మ పొత్తిళ్లలో
కళ్లు తెరిచిన నాకు
అమ్మకంటే ముందు
కనిపించింది నాన్నే!...
సృష్టి ఉన్నంత వరకూ
నాన్న చిరంజీవే!

అంటూ నాన్నతో గల అనుబంధాన్ని హృద్యంగా చిత్రించారు.

"అమ్మ పుట్టినూరు" కవితలో

"అమ్మ పుట్టినూరంటే...
అందరికీ మల్లే నాకు ఇష్టమే
...అమ్మ పుట్టినూరు ఇప్పుడు సోకుల
నమూన
పతనమయిన విలువల ఇనుప
ఖజానా"

అని ఒకప్పటి అమ్మ పుట్టినూరును జ్ఞాపకం చేసుకుంటూ, ఆ ఊరు ఇప్పటి పరిస్థితిని యాంత్రికతను కళ్లకు కట్టినట్టు




చెప్పడం జరిగింది.

ఇంకా "పల్లె జ్ఞాపకాల ముల్లె", "కరువు చిత్రం", "ఎఫ్ఐఆర్" కవితలలో గుండెలకు హత్తుకునేలా విలువైన, పదునైన పదజాలం ప్రయోగింపబడి ప్రతి ఒక్క సాహితీ పిపాసులు చదువ తగ్గ కవితాసంపుటి "తిరంగా ముస ల్మాన్" అనిపిస్తున్నది. తగిన చిత్రాలతో అందంగా తీర్చిదిద్దబడి పఠితల మనస్సులకు ఆహ్లాదాన్ని, ఆర్ద్రతను పంచడమే కాక కనువిందు చేసేలా ముద్రించబడింది.

**పుస్తక సమీక్ష**

**'తిరంగా ముసల్మాన్'**
**(కవితా సంపుటి)**
రచయిత
**రాజాహుస్సేన్**
విశ్లేషకుడు
**వంజివాక సతీష్‌కుమార్‌రెడ్డి**
ప్రతులకు
బాలూరు గౌరీశంకర్, జర్నలిస్ట్,
సంపాదకులు,
1-8-702/33/20ఎ,
పద్మాకాలనీ, నల్లకుంట,
హైదరాబాదు – 500 044.

Registered : RN 1156 / 57
No. PLG / NL / 9 - 8 / 06





అల్లూరు గ్రామస్థుల తరఫున జమీన్‌రైతు సహాయ సంపాదకుడు అల్లూరు రహీంను సత్కరిస్తున్న కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ రవిచంద్ర, రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి.

పెండ్లి పట్టుచీరల మొట్టమొదటి శిల్క్ మార్క్ షోరూం

న్యూరాజ్యలక్ష్మిహాల్ A/C

చిన్నబజార్, నెల్లూరు. ఫోన్: 2331812. ప్రొ॥ బి.వి.రమణయ్య

మార్కెట్ ధరలకన్నా 40% తగ్గింపు

పట్టు చీరలు
ఫ్యాన్సీ చీరలు
లేటెస్ట్ వర్క్ శారీస్,
డ్రెస్ మెటీరియల్స్
గాగ్రాస్ పై



మా ధరలు, మా నాణ్యత, మా వెరైటీలు మార్కెట్‌లో మరి ఏ యితర ఆఫర్లు, స్కీములు ఇవ్వలేవని కచ్చితముగా చెప్పగలము.

విజయీభవ!



శ్రీ ఆమంచర్ల శంకరనారాయణ
B.Com.,B.L., FCA, D.I.S.A(ICA)
చార్టర్డ్ అకౌంటెంట్, నెల్లూరు
శాసనమండలి - తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి

విద్యావంతుడు, వినయశీలి, సేవాతత్పరుడు, నిజాయితీకి మారుపేరు, విద్యార్థి దశ నుండి ప్రజా సమస్యలపై పలు పోరాటాలు చేసిన మన నెల్లూరీయుడు, స్నేహశీలి... మా మిత్రులు

శ్రీ ఆమంచర్ల శంకరనారాయణ గారిని

ఆశీర్వదించి, విజయం చేకూర్చమని వినయపూర్వక విజ్ఞప్తి.

డా॥ ఐ.అనిల్ కుమార్‌రెడ్డి / ఐ.అజయ్‌కుమార్‌రెడ్డి



డాక్టర్ బి.సుందరరామిరెడ్డి
మాజీ ఎమ్మెల్యే, ఆత్మకూరు



శ్రీ కొమ్మి లక్ష్మయ్యనాయుడు
ఎమ్మెల్యే, ఆత్మకూరు

సంక్రాంతి శుభాకాంక్షలు



నెల్లూరు వినీలాకాశంలో విరిసిన రంగుల హరివిల్లు

జమీన్‌రైతు

ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు
సంక్రాంతి శుభాకాంక్షలు



బి.రాఘవేంద్రరెడ్డి
జడ్పీటీసి మెంబర్, ఎఎస్.పేట

డా॥ బి.రవీంద్రనాథ్‌రెడ్డి
సర్పంచ్, ఆత్మకూరు



Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.